ప్రజాశక్తి
ఆదివారం 23 జులై 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల


పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట

పట్టాలు పంపిణీ చేసిన మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగనన్న ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పుల్లలచెరువు మండలంలోని కొమరోలు గ్రామానికి చెందిన 41 మంది గిరిజనులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పక్కా గృహాలు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వంతో పాటు ఆర్డీటీ సంస్థ కూడా ఈ ప్రాంతంలోని గిరిజనులను ఆదుకోవడంలో ముందుందన్నారు. ఇటు ప్రభుత్వ సేవలతో పాటు ఆర్డీటీ సహాయాన్ని పొంది గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్ రెడ్డి, బివి సుబ్బారెడ్డి, త్రిపురాంతకం ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ షాబీర్ బాషా, గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

బహిరంగ సభకు హాజరైన జనం

మార్కాపురంలో దొంగలు పడ్డారు..

- చోటా నయూమ్ గ్యాంగ్ దోపిడీలో జగన్‌కు వాటా ఉంది
- పొదిలి బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి-పొదిలి

'మార్కాపురం రూపురేఖలు మార్చేస్తాడని ఇక్కడ మీరు నాగార్జునరెడ్డిని గెలిపించారు. మార్కాపురంలో దొంగలు పడ్డారు. ఆ దొంగ గ్యాంగ్ పేరు చోటా నయూమ్ గ్యాంగ్. ఈ గ్యాంగ్‌కి హెడ్ నాగార్జునరెడ్డి, తమ్ముడు కష్ణమోహన్‌రెడ్డి, మామ ఉడుముల శ్రీనివాస రెడ్డి, బావమరిది ఉడుముల అశోక్ రెడ్డి, పాండురంగా రెడ్డిలు గ్యాంగ్ సభ్యులు. ఈ చోటా నయూమ్ గ్యాంగ్ రాష్ట్రంలోనే అతి పెద్ద భూకుంభకోణానికి పాల్పడింది' అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా పొదిలిలో శనివారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

మార్కాపురం మెడికల్ కాలేజ్ చుట్టుపక్కల ఉన్న రాయవరం, ఇడుపూరు, గోగులదిన్నె, గుబ్బారు గ్రామాల్లో 378 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేశారని, ఒక్కో ఎకరం విలువ ఎంతో తెలుసా? మొత్తం స్కాం విలువ రూ.800 కోట్లని అన్నారు. ఈ స్కాం వెనుక క్విడ్ ప్రో కో ఉందని, ఈ స్కాంలో జగన్‌కి కూడా వాటా ఉందని ఆరోపించారు. మెడికల్ కాలేజ్ అక్కడే వస్తుందని ముందు ఈ చోటా నయూమ్ గ్యాంగ్ కి ఎలా లీక్ అయ్యిందో చెప్పాలన్నారు. కుందూరు సురారెడ్డి, మస్తాన్ వలీ, ఎల్లయ్య ఇలా అనేక మంది బినామీల పేర్లతో 378 ఎకరాలు కొట్టేశారన్నారు. ఆ ఆధారాలు తాను ఈ బహిరంగ సభ వేదికగా బయటపెడుతున్నానంటూ వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ భూమి వారసత్వంగా వచ్చిన భూమి ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ గ్యాంగ్ రామచంద్రాపురంలో 5 ఎకరాలు, పెద్ద యాచవరంలో 45 ఎకరాలు, రాజుపాలెంలో 6 ఎకరాలు, మార్కాపురం టౌన్‌లో 11 ఎకరాలు, చింతకుంటలో 90 ఎకరాలు, భూపతిపల్లెలో 105 ఎకరాలు, గజ్జలకొండలో 19 ఎకరాల భూమిని కొట్టేసిందన్నారు. ఆఖరికి ఆ చెన్నకేశవుడిని (దేవుడిభూమి) కూడా ఈ చోటా నయూమ్ గ్యాంగ్ ▶ 2లో

మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

నేను అవినీతికి పాల్పడితే నిరూపించి.. అరెస్ట్ చేయించండి

చర్చకు రావాలంటూ ఎమ్మెల్యే బుర్రాకి డాక్టర్ ఉగ్ర సవాల్ 3లో

ఇసుకాసురులపై చర్యలేవీ?

- ప్రభుత్వ కార్యాలయాల పేరుతో 20 వేల టన్నుల ఇసుక అమ్ముకున్న వైనం
- కేసు పెట్టాలని కలెక్టర్ ఆదేశించినా చర్యలు శూన్యం

3లో

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

రైతులకు మేలు జరిగేలా చర్యలు

- పంటల సాగు విస్తీర్ణం పెరిగేలా కృషి
- అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రైతులకు అన్ని రకాలుగా మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు రూపొందించిన ఏరువాక కేంద్రం బ్రోచర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగుకు రైతులంతా సమాయత్తం అవుతున్నందున సాగునీరు విడుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంటల సాగు విస్తీర్ణం బాపట్ల జిల్లాలో మరింత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఒక లక్షా 53 వేలా 136 ఎకరాలలో 26 రకాల పంటలను రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో 6,779 ఎకరాల్లో పంటలు వేశారన్నారు. రైతులు పండిస్తున్న పంటలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, బీమా వర్తింపచేయాలన్నారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద ఒక లక్షా 51 వేలా 265 మంది రైతులకు కే.వై.సి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఒక లక్షా 37 వేల 676 మంది రైతులకు కే.వై.సి పూర్తయిందన్నారు. మిగిలిన 13, 589 మందికి ఎందుకు చేయలేదని అధికారులను కలెక్టరు నిలదీశారు. బాపట్ల మండలంలో అధికంగా 1,352 పెండింగ్‌లో ఉండగా జె.పంగులూరులో 1,158, మార్టూరులో 822, బల్లికురవలో 878 పెండింగ్‌లో ఉండడంపై అధికారులను ప్రశ్నించారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. రైతుల పేర్ల నమోదులో సాంకేతిక సమస్యలు, పొరపాట్లు వస్తే స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కౌలు రైతులలో సి.సి.ఆర్.సి కార్డులు పొందిన వారికి పంట రుణాలు అందిస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ మంతెన దశరథమహారాజు మాట్లాడుతూ పంటల సాగు చేసుకుంటున్న రైతులకు సాగునీరు అందించేలా అధికారులు ▶ 2లో

మణిపూర్ మహిళలపై హింసను ఆపాలి

- ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, శ్రామిక మహిళా సంఘాల డిమాండ్

కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపేందుకు ప్రధానమంత్రి మోడీ పూనుకోవాలని, హింసను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, శ్రామిక మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హింసను ఆపాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, శ్రామిక మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఒంగోలు సాగర్ సెంటర్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి పి. కల్పన, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం హింసాకాండను అరికట్టేందుకు ఏ ప్రయత్నం చేయలేదని, మానవత్వంలేని ప్రధానిగా మోడీ చరిత్రలో మిగిలిపోతారని విమర్శించారు.కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు ఎస్‌డి షమ్మి, నాయకులు బి రాజ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, గోవిందమ్మ, రాజేశ్వరి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రవీణ్, హేమంత్, ససంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

మార్కాపురంలో దొంగలు పడ్డారు..

(మొదటిపేజీ తరువాయి)

వదలలేదన్నారు. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయానికి చెందిన భూమిని కొట్టేశారని చెప్పారు. మార్కాపురంలో ప్రజలు, వ్యాపారస్తులు ప్రభుత్వానికి జిఎస్టీతో పాటు కేయాటి అనే కొత్త పన్ను కూడా కట్టాలని, చోటా నయామ్ గ్యాంగ్ కేయాటి వసూలు చేస్తుందన్నారు. కేయాటి అంటే ఏంటో తెలుసా కుదురూ – ఉడుముల ట్యాక్స్ అన్నారు. పొదిలిలో ఒక చర్చి కి సంబంధించిన భూమిని కబ్జా చేసి ఉడుముల ఆసుప్రతిని నిర్మించారని చెప్పారు. ఎమ్మెల్యే బావమరిది అశోక్ రెడ్డి, మామ శ్రీనివాసులరెడ్డి కలెక్ట్ చేసిన కేయాటితో రూ.50 కోట్లు విలువైన ఉడుముల ఆసుపత్రి నిర్మించారన్నారు. ఈ చోటా నయామ్ గ్యాంగ్ డ్రగ్స్ దందా కూడా చేస్తోందన్నారు. ఇటీవల మార్కాపురానికి డ్రగ్స్ తీసుకువస్తున్న సమయంలో దరిమడుగులో ఎస్ఈబి అధికారులు చోటా నయామ్ డ్రగ్ గ్యాంగ్‌ని పట్టుకున్నారన్నారు. ఈ దందా బయటపడకుండా మంత్రి ఆదిమూలపు సురేష్ స్వయంగా రంగంలోకి దిగి కేసు లేకుండా చేశారన్నారు. మూసి, గుండ్లకమ్మ నదుల నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని చెప్పారు. రేషన్ బియ్యాన్ని కూడా చోటా నయామ్ గ్యాంగ్ వదల లేదన్నారు. కష్టపట్నం పోర్టుకి తరలించి నెలకి కోటి రూపాయలు కొట్టేస్తున్నారన్నారు. జగన్ మార్కాపురానికి అనేక హామీలు ఇచ్చాడని, వెలిగొండ పూర్తిచేసి సాగు, తాగు నీరు ఇస్తానని చెప్పాడని గుర్తుచేశారు. పొదిలిలో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేస్తానని అన్నాడని, ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదన్నారు. మార్కాపురాని అభివృద్ధి చేసింది టిడిపి అన్నారు. కందుల నారాయణరెడ్డి తన వెంటపడి మరీ మార్కాపురానికి నిధులు తీసుకొచ్చారని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి పిల్ల కాలువల ద్వారా ప్రతి ఎకరానికీ సాగునీరు అందిస్తామన్నారు. టిడిపి హయాంలో 4800 టిడ్కో ఇళ్లు నిర్మించామని, 10 శాతం పనులు పూర్తి చెయ్యలేని చేత్త ప్రభుత్వం ఇదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు పూర్తి చేసి టిడ్కో ఇళ్లు అందిస్తామన్నారు. జగన్ దెబ్బకి పలకల తయారీ పరిశ్రమ సంక్షోభంలో పడిందన్నారు. సుమారు 15 వేల మంది ఈ రంగంపై ఆధారపడ్డారని చెప్పారు. రాయల్టీ, పన్నులు, కరెంట్ చార్జీలు జగన్ విపరీతంగా పెంచేశాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన పలకల తయారీ పరిశ్రమను కాపాడతామని, సబ్సిడీలు అందిస్తామని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురంలో జరిగిన ల్యాండ్ స్కాంల పై ప్రత్యేక సిట్ వేస్తామని, కొట్టేసిన ప్రతి ఎకరా వెనక్కి తీసుకుంటామని, పేదలకు పంచేస్తామని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసిపికి తొమ్మిది మంది ఎమ్మెల్యే, ఇద్దరు ఎంపిలు, టిటిడి ఛైర్మన్.. ఇంతమంది ఉన్నా ఏమి ఒరిగిందన్నారు.

రైతులకు మేలు జరిగేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని కోరారు. పొలంగట్లపై శనగపంట వేసేలా రైతులను చైతన్యపరచాలన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, పశుసంవర్ధక శాఖ అధికారి హను మంతరావు, ఎల్.డి.ఎమ్ శివకష్ణ, నాబార్డ్ డి.డి.ఎమ్ శరత్, కమిటీ సభ్యులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

సాధనతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని జిల్లా కలెక్టరు పి.రంజితా బాషా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలకు శ్రీ భావపురి విద్యాసంస్థలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థ ప్రధానాచార్యులు ఆవుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓటరు సర్వే పరిశీలన

ప్రజాశక్తి బాపట్ల

పార్టీలకతీతంగా పారదర్శకంగా ఓటరు వెరిఫికేషన్ నిర్వహించాలని టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కోరారు. బాపట్ల పట్టణంలోని 11వ వార్డు 96వ బూత్‌లో శనివారం నిర్వహించిన ఓటరు వెరిఫికేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఒలు, నాయకులు పాల్గొన్నారు.

దేవపాలనకు జన్మదిన శుభాకాంక్షలు

దేవపాలనకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ వారి ఆధ్వర్యంలో రోటరీ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, విశ్రాంత ఆర్‌జెడి డాక్టర్ ఉబ్బా దేవపాలన 74 వ జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. అనంతరం దేవపాలన దంపతులను శాలువా, పూల మాలలతో సన్మానించారు. అనంతరం వక్తల మాట్లాడుతూ దేవపాలన సాహితీ, కళా రంగాలలో సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టరాజు శ్రీరామ చంద్రమూర్తి, గాడేపల్లి దివాకర దత్తు,నర్రా శ్రీలక్ష్మి, అళహరి హరిప్రసాద్, పసుపులేటి ఆంజ నేయులు, మలాది శ్రీనివాసరావు,చుండూరి మురళీ సుధాకరరావు, ఎజిపి రమేష్ బాబు, తమ్మన శ్రీనివాసరావు, అంజాద్ బాషా, చందలూరి కష్ణ, దేవపాలన బంధువులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేత

ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేస్తునఉన శివ

ప్రజాశక్తి - కర్లపాలెం

అత్యవసర పరి స్థితిలో వున్న రోగిని కాపా డేందుకు డిజిటల్ ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిఎస్ఆర్ బిల్డర్ అధినేత గుండ్రెడ్డి శివ తెలిపారు. మండల పరిధిలోని యాజలి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతం కంపెనీ ఎపి క్లస్టర్ హెడ్ పిన్నిబోయిన రత్నం యాదవ్ ఆధ్వర్యంలో డిజిటల్ ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను గుండ్రెడ్డి శివ శనివారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడం వలన రోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల సాంబశివరావు పాల్గొన్నారు.

తెలుగు సాహితీ సారథి 'దాశరథి'

ప్రజాశక్తి- బాపట్ల

సమాజంలోని సామాజిక రుగ్మతలు దూరం చేయటానికి సాహిత్యం ద్వారా అగ్ని ధారలు కురిపించిన కవి దాశరథి అని సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ తెలిపారు. దాశరథి 98వ జయంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ లర్పించారు. ఈ సందర్భంగా నరసింహ వర్మ మాట్లాడుతూ దాశరథి దాదాపు 2 వందల పై చిలుకు సినిమాలకు రెండు వేలకు పైగా పాటలు రచించి తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దాశరథి తన సాహిత్యంలో ఎక్కడా అశ్లీలత అసభ్య పదాలకు తావివ్వలేదన్నారు. అమ్మ భాషలోని కమ్మదనంతో అమ్మ అన్నది ఒక కమ్మని మాట అనే సాహిత్య అభిమానులను రంజింప చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ కష్ణ, మర్రి మాల్యాద్రి రావు, ఎం. జాకబ్, సీతా రామాంజ నేయులు, శ్రీరామ చంద్రమూర్తి, శ్రీనివాసరావు, మురళి, రాధా కష్ణమూర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-అర్ధవీడు

అర్ధవీడులోని అంబేద్కర్ గురుకుల కళాశాల (పాఠశాల)లో 2023–24 సంవత్స విద్యా సంవత్సరంలో జూనియర్ ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బండి బలరాం రెడ్డి తెలిపారు. కళాశాలలో ఎంఇసి, సిఇసి కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆపూర్తి వివరా లకు 9000660581, 8099118882 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ప్రకాశంజిల్లా, ఒంగోలుకు చెందిన చెన్నూరి కేశవ తండ్రి లింగయ్య, గారికి పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.95/2 రులో 30 గదుల 5 చ.అ.లు. దాఖలా విక్రయ దస్తావేజు నెం. 32/1995, 2510/2004, 1607/2007, 275/2008 లను తీసుకొని నేను తేది.17.07.2023న సంతనూతల పాడు నుండి బైకుపై ఒంగోలుకు పని మీద వచ్చు చుండగా కర్నూలురోడ్డు దగ్గర ఫ్లైవర్ బ్రిడ్జి వద్దకు వచ్చి చూసుకొనగా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింద చిరునామాకి గాని, ఫోన్ నెంబరుకు గాని తెలుప వలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
చెన్నూరి కేశవ తండ్రి లింగయ్య
డోరు నెం. 6-360,
శ్రీరామ్ కాలని, కర్నూలు రోడ్డు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్.9440481078

బస్సు పాస్‌లు అందజేత

రాచర్ల : రాచర్లకు చెందిన సామాజిక కార్యకర్త, ఆర్‌టిసి కండక్టర్ శంకర్ నాయుడు గిద్దలూరు, తురిమెళ్ల కళా శాలల్లో ఇంటర్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులు రూ.10 వేల విలువైన బస్సు పాస్‌లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలిచి అందరికీ స్ఫూర్తిగా నిలవాలన్నారు. బస్సు పాస్‌లు అందుకున్న విద్యార్థులు శంకర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీని కలిసిన ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

సుప్రీంకోర్టు న్యాయవాది, వైసిపి రాజ్యసభ సభ్యులు నిరంజన్‌రెడ్డిని రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ అంజలిప్రసాద్ రెడ్డి, యలమందారెడ్డిలు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

In The Court of The Senior civil Judge At:BAPATLA.

O.S .NO :8/2023.

Between:
బోయిన జోషిబాబు ....Petitioner.
V/S
గర్నెపూడి హుల్దా రాణి,W/o సుందరరావు,
హిందూ వయస్సు 47 గృహిణి R/o
కొత్త కంకటపాలెం R/o వెదుళ్లపల్లి గ్రామం,
బాపట్ల మండలం, గుంటూరు (బాపట్ల) జిల్లా.
Bapatla. SCJC.......Respondent.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్ గర్నెపూడి హుల్దా రాణి వద్ద పిటిషనర్ బోయిన జోషి బాబు కొంత సొమ్మును అప్పుగా తీసుకొని ఉన్నారు. అప్పు తీర్చలేని పరిస్థితిలో ఉన్నందున ప్రొవిన్షియల్ దివాలా చట్టం 1920 సెక్షన్ 10 ప్రకారం పిటిషనర్ తరపున పిటిషన్ దాఖలు చేసుకొని యున్నారు. ఇంకా ఎవరైనా పిటిషనర్ వద్ద అప్పు తీసుకొని ఉంటే ది:24-7-2023న ఉదయం 10 : 30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది :24-7-2023.

వాది తరపు న్యాయవాది.
CH.SOWLU RAJU,
Advocate,Bapatla,
Cell:9392015440.

CHANGE OF NAME

I, **MUPPARAJU HYAMAVATHI** (Old Name), W/o.**DAVULURI VENKATESWARA RAO**, resident of H.No. 5-93, Main Road, Venkatarajupalem Village, Maddipadu Mandal, Prakasam District - 523211, Andhra Pradesh. I have changed my name from **MUPPARAJU HYAMAVATHI to DAVULURI HYMAVATHI** (New name) W/o. DAVULURI VENKATESWARA RAO, Hence forth i will be known as **DAVULURI HYMAVATHI** will be applicable for all purposes

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా చీరాల ప్రాంత ప్రజలకు తెలియపరచుచున్నది ఏమనగా..నేను కర్పూరపు ఆంజనేయులు డోర్ నెంబర్ 12-24A హస్తినాపురం, సాల్మన్ సెంటర్, చీరాల అను నేను ది 29-08-1983 నాటి దస్తావేజు నెంబర్ 3183/1983 బైపాస్ ప్రక్కన ఉన్న రెవెన్యూ లేఔట్ లో ఫ్లాట్ నెంబర్ 53 నాపై రిజిస్ట్రేషన్ అయ్యి ఉన్నది. ఈ యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ ని ఫోటో స్టాట్ నిమిత్తమై ది:20-7-2023 న గడియార స్తంభం సెంటర్ కు నా బైక్ పై వెళుచుండగా మార్గం మధ్యలో నా బైక్ కు తగిలించి ఉన్న కవర్లో ఉన్న డాక్యుమెంట్ కనిపించకుండా పోయినది. కావున పై తెలిపిన డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల పై తెలిపిన డాక్యుమెంట్ తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

ఇట్లు
కర్పూరపు ఆంజనేయులు S/o కోటేశ్వరరావు,
డోర్ నెంబర్ 12-24A హస్తినాపురం,
సాల్మన్ సెంటర్, చీరాల మండలం, బాపట్ల జిల్లా
Cell : 9652965525

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ప్రకాశం జిల్లా, ఒంగోలుకు చెందిన కంది మురలిమోహన్ తండ్రి చెన్నారెడ్డి గారికి పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.142/2 రులో 26 గదుల 18 చ.అ.లు. దాఖలా విక్రయ దస్తావేజు నెం. 3208/1985 ను తీసుకొని తేది. 16,07,2023న సంతనూతలపాడు నుండి ఆటోలో ఒంగోలుకు పని మీద వచ్చుచుండగా కర్నూలు రోడ్డు దగ్గర ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు వచ్చి చూసుకొనగా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింద చిరునామాకి గాని, ఫోన్ నెంబరుకు గాని తెలియ పరచవలసినదిగా కోరు చున్నాము.

ఇట్లు
కంది మురలి మోహన్
తండ్రి చెన్నా రెడ్డి
ఫ్లాట్ నెం.ఎఫ్2, జి.ఆర్.
హ్యాపీ హోమ్స్, కర్నూలు రోడ్డు,
ఒంగోలు, ప్రకాశంజిల్లా,
సెల్ నెంబర్.7032850679

ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు
'ఇ' ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీస్ నెం.
535/2023-24 నుండి 568/2023-24 వరకు, తేది 22-07-2023.

		టెండర్ నోటీస్ నెం. 535/2023-24 నుండి 544/2023-24 వరకు	టెండర్ నోటీస్ నెం. 545/2023-24 నుండి 568/2023-24 వరకు
1.	మొత్తం పనుల సంఖ్య .	10	24
2.	మొత్తం పనుల అంచనా విలువ	రూ 66.91లక్షలు	రూ.373.19 లక్షలు
3.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది.	24-07-2023 సాయంత్రం 4 గం. నుండి.	24-07-2023సాయంత్రం 4 గం. నుండి.
4.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది.	31-07-2023 సాయంత్రం 4 గం. ల వరకు.	07-08-2023సాయంత్రం 4 గం. ల వరకు.
5.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్ లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ మరియు సమయము.	31-07-2023 సాయంత్రం 4-15 గం.ల వరకు.	07-08-2023సాయంత్రం 4-15 గం.ల వరకు.
6.	టెక్నికల్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము.		07-08-2023 సాయంత్రం 4-30 గం.లకు.
7.	ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము.	31-07-2023 సాయంత్రం 4-30 గం. లకు.	07-08-2023 సాయంత్రం 4-45 గం.లకు .

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా.
www.eprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం//
కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ.

ఇసుకాసురులపై చర్యలేవీ..?

- ప్రభుత్వ కార్యాలయాల పేరుతో 20 వేల టన్నుల ఇసుక అమ్ముకున్న వైనం
- కేసు పెట్టాలని కలెక్టర్ ఆదేశాలిచ్చిన చర్యలు శూన్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇసుక కుంభకోణం మరుగున పడింది. గతంలో యర్రగొండపాలెంలో పని చేసిన పంచాయితీరాజ్ డిఇ, ఓ అధికార పార్టీ నేతకలిసి ఇసుకను పక్కదారి పట్టించారు. సుమారు రూ.2 కోట్ల మేర బొక్కేశారు. అధికారుల లెక్కల ప్రకారం 20 వేల టన్నులు ఇసుక పక్కదారి పట్టినట్లు సమాచారం. దాన్ని విలువ బహిరంగ మార్కెట్లో రూ.2 కోట్లకు పైగానే ఉంది. ప్రభుత్వ భవన నిర్మాణాలకు సరఫరా చేయాల్సిన ఇసుకను ఆ ఇద్దరూ కలిసి అమ్ము కున్నారు.

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండ పాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు టన్ను ఇసుకను రూ.375 రూపాయల చొప్పున ముందస్తు చెల్లింపులు లేకుండా నేరుగా ఇండెంట్లు ఇచ్చి సరఫరా చేసింది. అధికార పార్టీ నేత, పంచాయతీ రాజ్ డిఇ కలిసి ఆ ఇసుకను అధిక ధరలకు అమ్ముకున్నట్లు ఆరోపణలుఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ సెంటర్ల కోసం ప్రభుత్వం 45 వేల టన్నుల ఇసుకను కేటాయించింది. యర్రగొండపాలెం మండలానికి 14,464 టన్నులు, పుల్లలచెరువు మండలానికి 9,578 టన్నులు, త్రిపురాంతకం మండలానికి 13,010 టన్నులు, దోర్నాల మండలానికి 8,906 టన్నులు, పెద్దారవీడు మండలానికి 7,203 టన్నుల చొప్పున ఇండెంట్లను పంచాయతీరాజ్ శాఖ అధికారులు 2020లో జనరేట్ చేశారు. గతంలో పనిచేసిన డిఈ, యర్రగొండపాలెంకు చెందిన నేత కలిసి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి సరఫరా చేయకుండా 20 వేల టన్నుల ఇసుకను బయట వారికి ఎక్కువ ధరకు అమ్ముకున్నారు. దీని విలువ ప్రభుత్వ లెక్క ప్రకారం 80 లక్షల రూపాయలు ఉండగా, బహిరంగ మార్కెట్లో రూ.2.50 కోట్లు ఉంటుందని అంచనా. గతంలో కాంట్రాక్టర్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఇసుక అమ్ముకున్న విషయం వెలుగులోకి వచ్చింది. కలెక్టర్ రికార్డుల పరిశీలనలో ప్రాథమిక ఆధారాలు కొన్ని లభించడంతో ఇసుక అక్రమార్కులపై కేసులు పెట్టాలని పంచాయతీరాజ్ అధికారులు ఆదేశించారు. కాంట్రాక్టర్లు ఇప్పటికీ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్రమార్కులు తరలించిన ఇసుక డబ్బులు వారి బిల్లుల నుంచి మినహాయించుకోకవడం ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక సతమతమవుతున్నారు. ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

యూనిఫాం అందిస్తున్న నరేంద్రకుమార్

యూనిఫాం అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆదిశగా రాణించాలని ప్రముఖ న్యాయవాది కొల్లా నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు శనివారం యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణంశెట్టి రమేష్‌బాబు, పర్చూరు ప్రాంతీయ విద్యాభివృద్ధి సంఘం అధ్యక్షుడు షేక్ అహ్మద్‌బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు ఎస్.అవని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

25న మిర్చి రైతుల సదస్సు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

బాపట్ల జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో ఈనెల 25న మిర్చి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు మంచాల వెంకట్రామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథులుగా గుంటూరు లాం ఫాం శాస్త్రవేత్తలు రమణ, వేణుగోపాలరావు, ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య హాజరవుతారన్నారు. సదస్సులో మిర్చి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు మంచి చేతిరాతపై శిక్షణ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మండల పరిధిలోని గంగవరం గ్రామంలో గంగవరం బాలల విద్య, వైజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో మంచి చేతి రాత (ఇంగ్లీషు)పై రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంచాల వెంకట్రామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఒంగోలుకు చెందిన గుడ్ హ్యాండ్‌రైటింగ్ ఇనిస్టిట్యూట్ శిక్షకులు మంచి చేతరాతపై శిక్షణ ఇవ్వనున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్నివినియోగించు కోవాలని నిర్వాహకులు కోరారు.

టిడిపి గెలుపు కోసం కృషి చేయాలి

మాజీమంత్రి నక్కా ఆనందబాబు

ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

టిడిపి కార్యకర్తలు ఐక్యంగా వుండి పార్టీ గెలుపుకు కృషి చేయాలని మాజీమంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. ఎలాంటి అభివృద్ధి లేకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం వైసిపి చేస్తుందని ఆరోపించారు. వేమూరు నియోజకవర్గం లో ఎక్కడా జరిగిన అభివృద్ధి లేదని మంత్రి నాగార్జున అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. వివేకా హత్య కేసు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పూర్తిగా తెలుసునని తెలిపారు. ఆ కేసు నుంచి అవినాష్ రెడ్డిని కాపాడటానికి ప్రయత్నిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా,మండల కన్వీనర్ వాకా శేషుబాబు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందరరావు, నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, కరుణ శ్రీనివాసరావు, రాయన ప్రసాద్, నాగరాజు,డోలా శివకుమార్, వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా పారదర్శకంగా

తయారు చేయాలి : ఆర్‌డిఒ

సర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రేపల్లె

ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలని ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారథి తెలిపారు. పట్టణంలోని 25,26,27 పోలింగ్ కేంద్రాల పరిధిలో బిఎల్ఒలు ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేను ఆర్‌డిఒ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఒలు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. మరణించిన ఓటర్లను జాబితాను తొలగించ చాలన్నారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉన్నా, ఒకే ఇంటి నెంబర్‌తో అధిక ఓట్లు ఉన్నా గుర్తించాలన్నారు. రాజకీయ పార్టీ నాయకులు ఈ పరిశీలనలో ఏవైనా తప్పులు ఉన్నట్లుగా గ్రహిస్తే బిఎల్ఓల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువస్తే సరిదిద్దడానికి చర్యలు చేపడతామన్నారు. శిక్షణ పొందిన వారు బూత్ స్థాయి అధికారులకు సూచనలు చేయాలని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా సమగ్రవంతంగా ఉన్నప్పుడే ఎన్నికలు సజావుగా సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. విజయ సారథి అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి- చీరాల

భార్యా భర్తల మధ్య వివాదాల కారణంగా ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటనపై ఒన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... రామకష్టాపురానికి చెందిన ఎస్. శ్రీనివాసరావు, మహాలక్ష్మి దంపతులు. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. శ్రీనివాసరావు మద్యానికి బానిస కావడంతో దంపతుల మధ్య వివాదాలు జరుగుతున్నారు. ఈ క్రమంలో శ్రీనివాసరావు 2018 లె ఇంటి నుంచి వెళ్లిపోయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో తిరిగి ఇంటికి వచ్చాడు. కొద్దిరోజులు మామూలుగానే ఉన్నాడు. ఇటీవల మళ్లీ మద్యానికి అలవాటు పడ్డాడు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో శ్రీనివాసరావు గురువారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఎంత వెతికినా ఆయన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో శుక్రవారం రాత్రి మహాలక్ష్మి, పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-జరుగుమల్లి

కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కె.బిట్రగుంట వద్ద రైల్వే ట్రాక్‌పై శనివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కొండపి బీసీ కాలనీకి చెందిన కొనిజేటి శ్రీకాంత్ (29) అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాలుగా జెసిబి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఇటీవల తమ సొంత భూమిని అమ్మి కొత్త జెసిబిని కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో రెండు రోజుల క్రితం శ్రీకాంత్ తన భార్య ప్రసన్నతో గొడవ పడ్డాడు. అనంతరం తాను చనిపోతానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో కె.బిట్రగుంట గ్రామ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడ శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు వున్నారు. రైలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విఒఎలతో సమీక్ష

కనిగిరి : డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి విఒఎలు కృషిచేయాలని ఫైనాన్స్ డిపిఎం నరసింహారావు,ఏరియా కోఆర్డినేటర్ కత్తికళ్యాణ్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో విఒఎలతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు సభ్యుల జీవనోపాధుల సర్వేను సక్రమంగా నిర్వహించి వారు జీవనోపాధి పొందేలా సహకారం అందించాలని సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జీవరత్న పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఇంకొల్లు రూరల్ : ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీ ఏరియా ఫీల్డ్ ఆఫీసర్ ఎం.పవన్ తెలిపారు. ది ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాధారణంగా వచ్చే దగ్గు, జలుబుకు మాత్రలు అధికంగా వినియోగించరాదన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు జలుబు, దగ్గు మందులు వాడే విధానాన్ని గురించి వివరించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రావినూతల శ్రీనివాసరావు, గ్రామీణ వైద్యులు నాగేశ్వరరావు, నాగజ్యోతి దితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లి రాజశేఖర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. హాస్పిటల్ చికిత్స అనంతరం ప్రస్తుతం ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నాడు. మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు శనివారం రాజశేఖర్‌ను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలి : గొట్టిపాటి

ప్రజాశక్తి- సంతమాగులూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల ఆఖరున అద్దంకి నియోజక వర్గంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల పరిధిలోని పుట్టావారిపాలెం, అడ్డ రోడ్డు సమీపంలోనున్న ఎమ్మెల్యే అతిథి గృహంలో సంతమాగులూరు, బల్లికురవ మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సామాన్యులు పడుతున్న కష్టాలను తెలుసుకొనేందుకు నారా లోకేష్ యువగళం పాదయాత్రను చేపట్టినట్లు తెలిపారు. నియోజక వర్గ పరిధిలోని నలుమూలల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య విచ్చేసి పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - చీరాల

ప్రధానమంత్రి యశస్వి ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు సహాయ బీసీ సంక్షేమాధికారి రాజేష్ దాసు తెలిపారు. 9వ తరగతి నుంచి ఇంటర్ చదువుచున్న వెనుకబడిన తరగతులు, ఆర్థిక వెనుకబడిన తరగతులు, సంచార జాతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2.50 లక్షలకు మించి ఉండరాదన్నారు. అర్హులైన వారు వచ్చే నెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పుస్తకాలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - చీరాల

ప్రస్తుత పోటీ ప్రపంచంలోబ విద్యార్థి దశ నుంచే ఆంగ్ల భాషపై పట్టు అవసరమని పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాషపై విద్యార్థులకు పద్మ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల భాష సులువుగా అర్థం చేసుకునేందుకు అనిల్ కుమార్ స్పోకెన్ ఇంగ్లీష్ పై రచించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహమ్మద్ ఖాసిం, ఉపాధ్యాయులు బుర్ర బ్రహ్మం, డేగల అశ్వనీ, బుర్ల రామకష్ణ పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పూర్తిచేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల సమగ్ర సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఇఒలు పులి లాజర్,ఎన్. దేవరాజ్ సూచించారు. మండల పరిధిలోని అద్దేపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి 18 మంది చిన్నారులను ప్రాథమికోన్నత పాఠశాలలో చేర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 28 వరకూ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇడి ఉపాధ్యాయురాలు మేరీ,సిఆర్‌పి పాల్గొన్నారు.

మణిపూర్‌లో దాడులకు

ప్రభుత్వాల పేక్షకపాత్రే కారణం : సిఐటియు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మార్టూరులో మానహారం నిర్వహిస్తున్ననాయకులు, మహిళలు

చిన్న గంజాంలో నిరసన తెలుపుతున్న నాయకులు

మణిపూర్‌లో ఆదివాసులు,క్రైస్తవులుపై హిందూ మతోన్మాద శక్తులు 70 రోజులుగా పెద్ద ఎత్తున దాడులు చేస్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయని సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు తెలిపారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధిత మహిళలు ఫిర్యాదు చేసినప్పటికీ అక్కడి పోలీసులు కేసు నమోదు చేయకపోవడం బిజెపి ప్రభుత్వ వైఫల్యమ మన్నారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మణిపూర్ అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని సుప్రీంకోర్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చీవాట్లు పెట్టినట్లు తెలిపారు. దీంతో గత్యంతరం లేక కేంద్ర ప్రభుత్వం నిందితులను అరెస్ట్ చేసి శిక్షిస్తామని ప్రకటించినట్లు తెలిపారు. 400 పైగా చర్జిలను కూల్చినట్లు తెలిపారు. వేలమందిని గాయపరిచి 150 మందిని హత్య చేసినట్లు తెలిపారు. మణిపూర్‌లో నరమేధం జరువ్రతుంటే సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే వరకూ ప్రధాన మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడలేదంటే అక్కడి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఓట్ల రాజకీయాలు, మతాలను, కులాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే బిజెపి చర్యలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన డిమాండర్ చేశారు. అనంతరం మహిళలతో కలిసి మానవహారం నిర్వహించారు. **చిన్నగంజాం :** మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానుష చర్యలను ఖండిస్తూ సిఐటియు ఆధ్యర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి గున్నమనేని ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి గ్రామంలో ఊరేగించడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిళలపై అఘాయిత్యాన్ని పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణహోమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆపాలని కోరారు. మణిపూర్ అల్లర్లతో అట్టుడుగుతుంటే ప్రధాని మోడీ చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాకోబు , జకరయ్య, వెంకటేశ్వర్లు సూర్య చంద్రప్రకాష్, పుల్లారావు కరిముల్లా, మస్తాన్, రిక్షా యూనియన్ కార్మికులు, పాల్గొన్నారు. **బాపట్ల :** ప్రధాని మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని బాపట్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గుదే రాజారావు తెలిపారు. మణిపూర్ ఘటనను ఖండిస్తూ పాత బస్టాండ్ సెంటర్‌లో ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ భారత్ బచావో బేటి బచావో(భారతదేశాన్ని కాపాడుకుందాం ఆడపిల్లలను రక్షించుకుందాం) అని నినాదం ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటలకు అనుసరిస్తున్న విధానాలకు పొంతనలేదన్నారు. మణిపూర్ ఘటన భారత మాతపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. మణిపూర్ ఘటనకు ప్రధానమంత్రి, హోం మంత్రి అమిషా, మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు. నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరావు , కొచ్చర్ల వినయ్ రాజు, సిపిఎం కార్యదర్శి కష్ణ మోహన్ , జెబి. శ్రీధర్ , గిరిజన నాయకులు దేవరకొండ రాము , మహిళా నాయకురాలు దాసరి లక్ష్మి, దాసరి ఏసుబాబు, ఏపూరి జోసఫ్ , సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి- మేదరమెట్ల

గంజాయి విక్రయించినా, కొనుగోలు చేసినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి వకుల్ జిందాల్ హెచ్చరించారు. వార్షిక తనిఖీలో భాగంగా కొరిశపాడు పోలీసు స్టేషన్‌ను ఎస్‌పి శనివారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఆరు నెలల లోపు 200 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారు ఇప్పటికీ రిమాండ్‌లోనే ఉన్నారన్నారు. గంజాయిని ఒరిస్సా నుంచి మన రాష్ట్రంలోని అడవి ప్రాంతానికి తీసుకువచ్చి కొంతమంది ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. వారిపై సస్పెక్ట్ షీట్ దాఖలు చేస్తామని తెలిపారు. గంజాయి తాగే

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి

వారిని అదుపులోకి తీసుకొని ఎక్కడ కొన్నారు, ఎవరు సప్లై చేస్తున్నారు, ఎక్కడ దొరుకుతుంది అనే అంశాలను విచారణ చేస్తామన్నారు. మద్యం బెల్ట్ షాపులపై కూడా దాడులు జరిపిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రహదారిపై డమ్ములు ఏర్పాటు చేసి స్టిక్కర్లు అంటించినట్లు తెలిపారు. గతంతో పోల్చితే ప్రస్తుతం ప్రమాదాల సంఖ్య తగ్గినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ సిబ్బందితో పాటు కొంత పోలీసు సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. అద్దంకిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం సిగ్నల్ లైట్స్‌కు ప్రపోజల్ పెట్టినట్లు తెలిపారు. త్వరలో లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. నేరాలు, దొంగతనాల గురించి పోలీస్ సిబ్బందితో చర్చించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఎస్. ప్రసాదరావు, ఎస్‌బిఐ ఇన్‌స్పెకట్ట శ్రీనివాస్, అద్దంకి సిఐ యు. ఉమేష్, కొరిశపాడు ఎస్ఐ జివి. చౌదరి, ఎస్‌పి సిసి హరికష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ఎంపీ మోపిదేవి

ప్రజాశక్తి - నిజాంపట్నం

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. మండల పరిధిలోని అడవులదీవి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యం, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో సాంకేతిక సమస్యల కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు అందక పోతే

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీ మోపిదేవి

వారిని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గుర్తించి నేరుగా వారి ఇంటింటికి సందర్శించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, డిసిఎంఎస్ చైర్మన్ భాగ్యలక్ష్మి మదన్, ఎంపిటిసి నాజర్ ఖాన్, సర్పంచి శొంఠి శ్రీనివాసరావు, ప్రసాదం వాసుదేవ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **నగరం :** సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి చింతల శ్రీకష్ణయ్య తెలిపారు. మండల పరిధిలోని బోరమాదిగపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సాంకేతిక సమస్యల కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు ఎం. శ్రీనివాసరావు ,గ్రామ పంచాయితీ సర్పంచి చందోలు దేవదాసు, ఎంపిటిసి నల్లూరి శ్రీమన్నారాయణ, ఉపసర్పంచి రత్నబాబు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

రైళ్ల రాకపోకల్లో మార్పులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం, కడప మీదుగా ప్రయాణించే గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు నాన్ ఇంటర్ లాంకింగ్ పనులు జరుగుతున్న కారణంగా తాత్కాలికంగా ప్రయాణ దూరాన్ని కుదించినట్లు కడప రైల్వేస్టేషన్ మేనేజర్ నరసింహారెడ్డి శనివారం తెలిపారు. వినుకొండ సమీపంలోని చీకటీగ లపాలెం-శావల్యాపురం మధ్య నాన్ ఇంటర్ లాంకింగ్ పనులు ఈనెల 31 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. అందులో భాగంగా గుంటూరు-తిరుపతి (17261) రైలును ఈనెల 31 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు, తిరుపతి- గుంటూరు (17261) మధ్య ప్రయాణించే రైలును ఆగస్టు 1 నుంచి 3వ తేదీ వరకు తిరుపతి-మార్కాపురం మధ్య మాత్రమే నడుస్తుందన్నారు. రైల్వే ప్రయాణికులు ఈ విషయాన్ని గ్రహించాలని ఆయన తెలిపారు.

ప్రజా సింహగర్జనను జయప్రదం చేయాలి

బీసీ నాయకులు నారాయణ యాదవ్

ప్రజాశక్తి-గిద్దలూరు

నారాయణ యాదవ్

ఈ నెల 23న గుంటూరు, విజయవాడ జాతీయ రహదారి పక్కన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ప్రజాచైతన్య వేదికలో జరిగే ప్రజా సింహ గర్జన సభకు గిద్దలూరు నియోజకవర్గం నుండి భారీగా తరలి వెళ్తున్నట్లు నియోజకవర్గ బీసీ నాయకులు పెట్టెల నారాయణ యాదవ్ అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలు గాలికొదిలేసి వారి పార్టీ భవిష్యత్తు కోసం ఆరాటపడుతూ, ఒక పార్టీని మరొక పార్టీ విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నాయని అన్నారు. కావున ప్రజల భద్రత,ప్రజల భవిత, ప్రజల బాగు కోసం కొత్తతరానికి వారధిగా నిలుస్తూ బడుగు, బలహీన వర్గాలకు బాటలు వేస్తూ బహుజనులు కూడా రాజ్యాధికారం చేపట్టవచ్చునని, అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేసేలా చేస్తూ నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాటు చేయడం గర్వకారణమని ఈ సందర్భంగా తెలిపారు. కావున ప్రజలందరూ నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాటు చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి వస్తున్న బోడె రామచంద్ర యాదవ్‌కు మద్దతు తెలపాలని, అలాగే ప్రజా గర్జనకు భారీగా తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని నారాయణ యాదవ్ కోరారు.

రికవరీపై దృష్టి సారించాలి: డిపిఎం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలో పేరుకుపోయిన రుణ బకాయిల రికవరీపై దృష్టి సారించాలని వెలుగు డిపిఎం పి సనిత వెలుగు సిబ్బందిని ఆదేశించారు. శనివారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండలంలోని వెలుగు సీసీలు, విఓఏ లతో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ గుంజి రాంబాబు, ఐబి ఏపిఎం గంటా శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మల్లేశ్వరి, స్త్రీ నిధి మేనేజర్ శ్రీనివాస్, టంగుటూరు ఏపీఎం పి హనుమంతరావు, వెలుగు సీసీలు, వివోఎలు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అతివేగం ప్రమాదకరం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అతివేగం ప్రమాదకరం, నిర్దిష్ట వేగంతో ప్రయాణించండి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోండనిఎస్పీ వకుల్‌జిందాల్ ప్రజలకు సూచించారు. శనివారం ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో "నో యాక్సిడెంట్ డే" ను నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ నిర్దిష్ట వేగంతో ప్రయాణించండి వల్ల ప్రమాదాలు నివారించవచ్చన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-కురిచేడు

మండలంలోని అలవలపాడు గ్రామ అసిస్టెంట్ పోస్టు మాస్టర్ కిడ్నాప్, ఆపై హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు దర్శి డిఎస్‌పి అశోకవర్ధన్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పిసిపల్లి మండలం, లింగన్నపాలెంకు చెందిన కోవెలకుంట్ల వీరనారాయణాచారి కారు నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఇతను, ఓ యువతి కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వీరి మధ్య మనస్పర్థలు ఏర్పడి.. మాట్లాడుకోవడం లేదు. యువతి కురిచేడు మండలం అలవలపాడు గ్రామ పోస్టు ఆఫీసులో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా పనిచేస్తోంది. వీరనారాయణ చారి యువతిపై కోపం పెంచుకున్నాడు. ఈ నెల 18న తన స్నేహితులు అయిన దిలీప్‌కుమార్, నవీన్‌తో కలిసి కారులో వచ్చారు. అలవలపాడు గ్రామ మట్టి రోడ్డు వద్ద స్కూటీపై పోస్టు ఆఫీసుకి వెళ్తున్న యువతిని అడ్డగించి బలవంతంగా కారులో ఎక్కించుకొని వెళ్లిపోయారు. దిలీప్ కారు నడుపుకుంటూ పొదిలి దాటిన తరవాత కంభాలపాడు గ్రామ దగ్గరలో పాత డిఎడ్ కాలేజీ దగ్గరికి తీసుకెళ్లి అక్కడ బంధించి వీరనారాయణచారిని పెళ్లి చేసుకోవాలని బెదిరించాడు. దిలీప్ కారు తీసుకొని అక్కడ నుంచి వెళ్లిపోగా, వీరనారాయణచారి ఆమెతో గొడవపెట్టుకొని చంపాలనే ఉద్దేశ్యంతో తనతో తెచ్చుకున్న బీరు బాటిల్ పగలగొట్టి, దానితో ఆమె మెడ వద్ద కోసి గాయపరిచాడు. వీరనారాయణచారి మిత్రుడు నవీన్‌తో కలిసి అక్కడ నుంచి ఆమెని మోటార్‌సైకిల్‌పై కురిచేడులో వదిలిపెట్టి వెళ్లగా, జరిగిన విషయం బాధితురాలు తన తల్లిదండ్రులకు చెప్పింది. తల్లిదండ్రులు ఆమెను దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదుమేరకు త్రిపురాంతకం సిఐ పాపారావు ఆధ్వర్యంలో కురిచేడు ఎస్ఐ ఎం దేవకుమార్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం వెంకటాచలంపల్లి గ్రామంలో దొనకొండ అడ్డ రోడ్డు వద్ద నిందితులను అరెస్టు చేశారు.

మాట్లాడుతున్న దర్శి డిఎస్‌పి అశోకవర్ధన్‌రెడ్డి

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను ఒంగోలు నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. శనివారం ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ ఎన్టీఆర్ పార్కు వద్ద, కొప్పోలులో సుమారుగా 13 డివిజన్ ల అధ్యక్షులు, బూత్,సెక్షన్ ఇన్‌చార్జులు,నాయకులు మరియు కార్యకర్తల తో యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. దామచర్ల మాట్లాడుతూ ఈ నెల 25న పాదయాత్ర ఒంగోలు నగరానికి చేరుకుంటుందని, 26న నగరంలో అచలానంద ఆశ్రమం వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

వైసిపి వాళ్లు దాడి చేస్తే..

మాపై కేసులు పెట్టారు..

లోకేష్ ఎదుట పోతవరం గ్రామస్తుల ఆవేదన

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా పోతవరం గ్రామ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. ఇటీవల తమ గ్రామంలో వినాయకుడి నిమజ్జనం సమయంలో వైసీపీ వాళ్లు తమపై దాడి చేశారని, పోలీసులు వారిని వదిలిపెట్టి తమపై కేసులు పెట్టారని తెలిపారు. తాము 10 నెలలుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. ఈ సంఘటనలో పోలీసులు మహిళలపై కూడా కేసులు పెట్టి తమను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక నయాటైంట్ నడుస్తోందని మండిపడ్డారు. అధికారపార్టీ అరాచకాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం నిత్యకృత్యంగా మారిందన్నారు. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు వారిపైనే ఎదురుకేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై విచారణ జరిపి, ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు. వైసిపి నేతల ఒత్తిడితో అమాయకులపై బనాయించిన కేసులన్నీ ఎత్తేస్తామన్నారు.

పాదయాత్రలో కందుల నారాయణరెడ్డితో నారా లోకేష్

వికలాంగుడితో మాట్లాడుతున్న నారా లోకేష్

పట్టణంలోకి ప్రవేశించిన నారా లోకేష్‌ను కలిసిన పొదిలి 4వవార్డు ప్రజలు కలిసి తమ సమస్యలు వివరించారు. వర్షాలు లేని సమయంలో కనీసం మాకు తాగునీరు కూడా దొరకని పరిస్థితి నెలకొందని, ఉపాధి పనులు లేక కోసం వలసలు తప్పక వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పొదిలి పట్టణానికి వెలుగొండ ప్రాజెక్టు నిర్మించాలని, కేటాయించాలన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2వ సెమిస్టర్‌కు సంబంధించిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్లేల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి గోళ్ళమూడి అశోక్‌రెడ్డి, వార్డు మెంబర్ గొడిపేరు రాఘవులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఈతముక్కల మాధవరావు, వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు దామతోటి శ్రీనివాసులు వాయిల తాతయ్య, గొల్లపోతు గోవర్ధన్, పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు బుర్ల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పొదిలి: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 2వ సెమిస్టరు పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎలిబినేజర్, స్కూల్ కమిటీ చైర్మన్ చల్లా వెంకట రామిరెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: త్రిపురాంతకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు గోప వణిత అధ్యక్షతన సెమిస్టర్-2 పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు కోట్ల సుబ్బారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, ఎంఈవో కె తులసి మల్లికార్జున నాయక్, టి రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొట్టుముక్కల రిబ్కా, పిసి చైర్మన్ సిహెచ్‌వి రామిరెడ్డి పాల్గొన్నారు.

'అంబేద్కర్ విగ్రహం నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు..'

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని వెంగళాయపల్లి దళిత కాలనీలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అదే కాలనీకి చెందిన కొందరు దళితులు అడ్డుపుల్ల వేస్తున్నట్లు అత్తాల ఇస్సాక్ ఆవేదన వెలిబుచ్చారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల నాయకులమని చెప్పుకుంటూ అంబేద్కర్ బొమ్మ పెట్టుకున్న వారే విగ్రహం ఏర్పాటును అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.

సబ్ జైలు తనిఖీ

ప్రజాశక్తి-గిద్దలూరు

స్థానిక సబ్ జైలును వినుకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేందర్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు.జైల్ నందు జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి ఖైదీలతో మాట్లాడుతూ న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేని ఖైదీలకు మండల న్యాయసేవాధికార సంస్థ తరఫున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జైలు నుంచి విడుదల అయిన తరువాత ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, నేరాలకు దూరంగా ఉండాలని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని తెలిపారు. అలాగే జైలులో అందిస్తున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి ఖైదీలను జడ్జి గారు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాది ఎం.పిచ్చయ్య, జైల్ ఇంచార్జి సూపరెండెంట్ సి.హెచ్.ధర్మరాజు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదనరావు పాల్గొన్నారు.

ఫర్నీచర్ బహుకరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం, గుర్రపుడియ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మారెడ్డి కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఫర్నీచర్‌ను బహుకరించారు. గుంటూరు ఉదయ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, శేషారెడ్డి, వెంకట్రామిరెడ్డి రూ.85 వేల విలువైన రెండు బీరువాలు, రెండు టేబుల్స్, కుర్చీలు, పాఠశాలకు బహుకరించారు. కార్యక్రమంలో ఎంఈవో పి.రామారావు మాట్లాడారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆళ్ల సుజాత ,జడ్‌పిటిసి మరియు స్త్రీ శిశు సంక్షేమ సంఘం చైర్మన్ మారెడ్డి అరుణకుమారి, దాతలను పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ డి.రామిరెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్ని హంగులతో కల్యాణమండపం నిర్మించుకుందాం

మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో అన్ని హంగులతో కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభించుకుందామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. రూ. 1.60 కోట్లు టిటిడి నిధులతో నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపాన్ని స్థానిక నాయకులతో కలిసి శనివారం మంత్రి సురేష్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేస్తున్న సౌకర్యాల పట్ల ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ క్రింది భాగంలో కళ్యాణ మండపాన్ని నిర్మించి కళ్యాణ మండపం పైన రేకుల షెడ్డుతో డైనింగ్ హాలు నిర్మాణం చేస్తామని టిడిపి అధికారులు తెలిపినట్లు చెప్పారు. దీని వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగనుందని వివరించారు. దీనిపై స్థానిక నాయకులతో చర్చించారు. ప్రజలు రూ. 20 లక్షలు

మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

చెల్లించగలిగితే టిటిడి మరో రూ. 40 లక్షలు నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అప్పుడు కింది భాగంలో నిర్మించిన భవనాన్ని డైనింగ్ హాలు, స్టోర్ రూం, కిచెన్ హాలుగా ఏర్పాటు చేసి పై భాగంలో రేకులకు బదులుగా శ్లాబు వేయించి పై అంతస్తులో కళ్యాణ మండపం, వధువరుల గదులను నిర్మించుకోవచ్చని అందరి ఆమోదంతో తెలిపారు. దీంతో స్థానిక నాయకులు రూ. 20 లక్షలు విరాళాలుగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఆ నిధులను వెంటనే సేకరించి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి తెలియజేసి మరో రూ. 40 లక్షలు మంజూరు చేయించుకుందామని చెప్పారు. దీంతో మొత్తం రూ. 2.20 కోట్లతో కళ్యాణ మండపం అన్ని హంగులతో సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, పబ్బిశెట్టి శ్రీను, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైసిపి అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, నాయకులు ఐవి సుబ్బారావు, వెంకటేశ్వరరెడ్డి, కందూరి కాశి, పి రాములు నాయక్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపిపి కిరణ్ కుమార్

విలువలతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సెమిస్టర్ 2 పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి అభివృద్ధి పరిచిందని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, ఎంఈవో ఆంజనేయులు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎంవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గంజివారిపల్లిలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 120 మంది రోగులకు గుంటూరు ఎల్‌వి ప్రసాద్ కంటి హాస్పటల్ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. శుక్లలు, కంటి సమస్య ఉన్న వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదలు, గిరిజనులు ఉంటారని చెప్పారు. వారికి ఆరోగ్యం పట్ల సరైన అవగాహన లేక చూపు మందగించే వరకు పరీక్షలు చేయించుకోరని చెప్పారు. అందుచేత తమ గ్రామంలో ఏడాదికి ఒకసారైనా ఉచిత వైద్య కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి చికిత్సలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి ప్రసాద్ కంటి హాస్పటల్ వైద్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అధికారులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని యర్రగొండపాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు భవనంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కారం చూపాలన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉంటూ రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలియజేశారు. వర్షాలు పడినందున భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మరమ్మతులకు గురైన డీప్‌బోర్లకు మరమ్మతులు చేయిస్తే వాటి ద్వారా ప్రజలకు నీరు అందించవచ్చునని చెప్పారు. ఈ విషయంలో గ్రామీణ నీటి సరఫరా సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శ్రీకాంత్, ఆర్‌అండ్‌బి ఎఇ సందీప్ నాయక్, ఎంఈవో పి ఆంజనేయులు, ఇందిర క్రాంతి పథం ఎపిఎం కృపమ్మ, పీఆర్ జేఈ సుబ్బయ్య ఐసీడీఎస్ సూపర్ వైజర్లు పద్మజ, సుబ్బమ్మ, హేమలత, ఏపీవో సైలజ, ఐటిడిఏ ఏపీవో నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి ఆదిశేషు, ఎంపిటిసిలు ఆదిలక్ష్మి, ఏకుల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య ఐస్‌ఫ్యాక్టరీ వద్దు

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-సింగరాయకొండ

ఇళ్ల మధ్య ఐస్ ఫ్యాక్టరీ పెట్టవద్దంటూ సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి పంచాయతీలోని పకీర్ పాలెంలో గ్రామస్తులు శనివారం ఆందోళన చేసి అడ్డుకొని అధికారులకు వినతి పత్రం అందజేశారు. పకీరు పాలెంలోని ఇళ్ల మధ్యలో కుంచాల వెంకయ్య అనే వ్యక్తి ఐస్ ఫ్యాక్టరీ పెట్టేందుకు ప్రయత్నం చేస్తుండటంతో గ్రామస్తులందరు వెళ్లి అడగగా నా స్థలం, నా ఇష్టం అని చెప్పాడు. దీంతో గ్రామస్తులందరూ ఆ ఫ్యాక్టరీ స్థలం వద్దకు వెళ్లి ఇక్కడ ఐస్ ఫ్యాక్టరీ నిర్మించడం ద్వారా నీరు మొత్తం లాగివేయడం జరుగుతుందని, దీని వల్ల మా ఇళ్లల్లో నీటి సమస్య ఏర్పడుతుందని వాపోయారు. దీంతోపాటు గ్రామంలో లారీలు తిరగడం ద్వారా ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు. అయితే ఐస్ ఫ్యాక్టరీ పెట్టేందుకు వాళ్ళు ముందుకు రావడంతో విషయాన్ని పంచాయతీ కార్యాలయం దష్టికి తీసుకువెళ్లి ఐస్ ఫ్యాక్టరీ నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు. అదేవిధంగా తహశీల్దార్ సిహెచ్.ఉషాను కూడా కలసి వినతి పత్రం అందజేసి సమస్యలు గురించి వివరించారు. ఇళ్ల మధ్య నిర్మాణం చేపడుతున్న ఐస్ ఫ్యాక్టరీని నిలుపుదల చేయాలని, గ్రామ పంచాయతీ తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఈ సమస్య పరిష్కారం చేయాలని వారు కోరారు.

జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి..

ప్రజాశక్తి కంభం రూరల్

నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన ముఖ్య మంత్రి జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం ఉదయం, సాయంత్రం కంభం మండలంలోని యర్రబాలెం సచివాలయం పరిధిలోని లింగాపురం గ్రామంలో నిర్వహించిన 128వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ప్రతి వీధిలో మహిళలు ఎమ్మెల్యే అన్నాకు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆయా వీధుల్లోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్‌లను, జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కరపత్రాలను అందించి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు.

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

నాయకులు ప్రజల ఇళ్లను నేరుగా సందర్శించి వారితో వ్యక్తిగతంగా మాట్లాడినప్పుడు మాత్రమే నిజమైన అభివద్ధి అంటే ఏంటో చూడగలమనే ఉద్దేశ్యంతో మే గడప వద్దకు వచ్చామన్నారు. నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపీ ముఖ్య నేతలు,జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు,స ర్పంచ్ లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గహ సారదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కోర్టులో రికార్డుల పరిశీలన

దరిశి : జిల్లా జడ్జి భారతి స్థానిక కోర్టులను సందర్శించి రికార్డులను పరిశీలించి కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆమె పోలీసు గౌరవందనాన్ని స్వీకరించారు. అనంతరం వారిని బార్ రూములో న్యాయవాదులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె కోర్టు వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిఎల్‌వి ప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి జివిఎల్ సరస్వతి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోటిరెడ్డి, సురేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

కోర్టు వద్ద మొక్కలు నాటుతున్న జిల్లా జడ్జి ఎ.భారతి

నాణ్యమైన పొగాకునే వేలం కేంద్రానికి తేవాలి

టంగుటూరు : రైతులు తమ పరిధిలో పండించిన నాణ్యమైన పొగాకును వేలం కేంద్రానికి తెచ్చి గిట్టుబాటు ధరలు పొందాలని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు సూచించారు. శనివారం స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు బోర్డులో నిర్వహించిన వేలంలో పొగాకు కిలో అత్యధిక ధర రూ 250 పలికింది. బోర్డు పరిధిలోని చిరికూరపాడు, పంగులూరువారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1203 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. వాటిలో 1110 బేళ్లను కంపెనీల ప్రతినిధులు కొనుగోలు చేయగా 93 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. అత్యధిక ధర రూ.250లు పలకగా అత్యల్ప ధర రూ.160లు సరాసరి ధర రూ.241.75లుగా నమోదైనట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఓ జి.సునీల్ కుమార్, బోర్డు సిబ్బంది, రైతు నాయకులు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సెమిస్టర్-2 పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని హసనాబాదు, బోడే నాయక్ తాండా తదితర గ్రామాల్లో శనివారం సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు గుమ్మా యల్లేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బి మస్తాన్ నాయక్, నాయకులు చంద్రకాంత్ నాయక్, పాఠశాల కమిటి ఛైర్మన్ చిట్టే వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపిపి రమణమ్మ, నాగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాళ్లవాగులో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని రాళ్లవాగు కాలువలో ఫారెస్టు బంగ్లా సమీపంలో శనివారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. వారం రోజుల క్రితమే చనిపోయిన వృద్ధురాలిగా శవం కుళ్లిపోయి కనిపిస్తోంది. మృతురాలు ముదురు ఆకుపచ్చ చీర, గోదుమ రంగు జాకెట్ ధరించినట్లు ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఎస్సై జి కోటయ్య ఆధ్వర్యంలో గుర్తు తెలియని మహిళ మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహన చోదకుల అప్రమత్తతే..

సురక్షిత ప్రయాణానికి మార్గం : డిఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల

వాహన చోదకుల అప్రమత్తతే సురక్షిత ప్రయాణానికి మార్గమని బాపట్ల డిఎస్‌పి వెంకటేశులు తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో వివిధ వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ రెప్పపాటులో జరుగుతున్న ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. వాహనాలు నడిపే సమయాల్లో అత్యంత జాగ్రత్త అవసరమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇటీవల జరుగుతున్న అనేక ప్రమాదాలు కేవలం అవగాహన లోపం వల్లే జరుగుతున్నట్లు తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు తీసుకునే జాగ్రత్తలు ఎంతో ప్రధానమన్నారు. కొద్దిపాటి అవగాహన

మాట్లాడుతున్న ఎం వి ఐ రంగారావు

ఉంటే అతిపెద్ద ప్రమాదాలను కూడా అరికట్ట వచ్చన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం అనేక అనర్థాలకు దారితీస్తుందని తెలిపారు. నిర్లక్ష్యం, అజాగ్రత్త, అవగాహన లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాపట్ల రవాణా శాఖ ఎంవిఐ రంగారావు మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాతావరణానికి అనుకూలంగా డ్రైవర్లు వాహనాలు నడపాలన్నారు. వర్షాకాలంలోవానలు. శీతాకాలం దట్టమైన పొగ మంచులో అత్యంత జాగ్రత్తగా అన్ని వైపులా గమనిస్తూ వాహనాలు నడపాలి. మలుపుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సిగ్నల్ వేయకుండా వాహనం క్రాస్ చేయడం ప్రమాదకరమని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సిఐ కష్ణయ్య, ట్రాఫిక్ ఎస్‌ఐ సుధాకర్ పాల్గొన్నారు.

యస్‌బిఎ గుర్తింపు మూడేళ్లు పొడిగింపు

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎక్రిడిషన్ వారి గుర్తింపు మరో మూడు విద్యా సంవత్సరాలకు పొడిగించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శనివారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి 2001లో స్థాపించినట్లు పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తింపు, కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ శాశ్వత గుర్తింపు పొందిదన్నారు. నేషనల్ బోర్డ్ అఫ్ ఎక్రిడిటేషన్ వారిచే మూడు సార్లు గుర్తింపు, నాక్ వారిచే రెండు సార్లు ఏ గ్రేడ్ గుర్తింపు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వారిచే 2 (యఫ్) 12(బి) ద్వారా గుర్తింపు, అటానమస్ కళాశాలగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఏ గ్రేడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ద్వారా శాశ్వత గుర్తింపు, టైమ్స్ ఆఫ్ ఇండియా, సి.ఇ.జి.ఆర్ సంస్థల సర్వేద్వారా భారత దేశములోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఈ గుర్తింపు కళాశాలకు మరో కలికితురాయి కానున్నదన్నారు ఈ సందర్భంగా కళాశాలలో శనివారం అభినందన సభ నిర్వహించారు. సభలో సిఎస్ఇ విభాగాధిపతు హరిణి, ఇసిఇ విభాగాధిపతి కె. జగదీష్ బాబు, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు కళాశాల యాజమాన్యమునకు హర్షధ్వానాల మధ్య అభినందనలు తెలియజేశారు.

ఎస్‌బిఎ గుర్తింపు పత్రాన్ని చూపుతున్న యాజమాన్యం

గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించాలి

రాజామోహన్‌రావు

ప్రజాశక్తి-పర్చూరు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించేందుకు నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించారు. గుంటూరు ఛానల్‌ను పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ముఖ్యమంత్రి కార్యాలయం వరకూ రైతు పాదయాత్ర చేయనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కొల్లా రాజమోహన్‌రావు తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజమోహన్‌రావు మాట్లాడారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించటం వల్ల 50 గ్రామాలకు తాగు, సాగు నీటి అవసరాలు తీరుతాయన్నారు. 80 సంవత్సరాల నుంచి అలుపెరుగకుండా పోరాటం చేస్తున్నామన్న సంగతిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం నాయకులు మన్నం హరిబాబు, కొల్లా రామన్, లావు అంకమ్మ చౌదరి, యార్లగడ్డ అంకమ్మ చౌదరి, ఎల్.చౌడేశ్వరి, శివనాగేశ్వరరావు, నరశింహారావు, కె. రత్నకుమారి, ఈదర బ్రహ్మయ్య, సుబ్బారావు, విజయకుమార్, మహ్మద్‌బాషా, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాజామోహన్‌రావు



తహశీల్దారు ప్రభాకర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

తహశీల్దారు సన్మానం

ప్రజాశక్తి చీరాల

జగనన్న సురక్ష కార్యమ్రంలో భాగంగా రెవెన్యూ సేవలు అందించడంలో మండల పరిధిలోని కావూరిపాలెం పంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచినట్లు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి తెలిపారు. జగనన్న కార్యక్రమంలో భాగంగా కావూరి వారిపాలెంలో 8,200 సర్వీసులు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. దీంతో కావూరిపాలెం పంచాయతీ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. తమ పంచాయతీకి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చేందకు చీరాల తహశీల్దారు ప్రభాకర్ రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల కృషే కారణమని తెలిపారు. అందులో భాగంగా తహశీల్దారు ప్రభాకర్‌రావును శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీరాల గ్రామ వైసిపి నాయకులు పిట్టు నాగిరెడ్డి, మేడిపోయిన రత్నారెడ్డి, కావూరి యదలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండల పరిధిలోని రావినూతల ఆర్‌ఎస్ సిఎ స్టేడియం ఆవరణలో ఒంగోలు రోటరీ క్లబ్, పత్తిపాటి ప్రసాద్, నాదెండ్ల శ్రీనివాసరావు సహకారాలతో 40 మంది పేద విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థినులకు సైకిళ్లు ఉచితంగా అందజేసిన రోటరీ క్లబ్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు ఈర్పుగంటి హదయనాథ్, కారుసాల నాగేశ్వరరావు, మోపర్తి లక్ష్మణ్ నారాయణ, గురు బాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న గొట్టిపాటి రవికుమార్

పిడిసిసి బ్యాంకు చైర్మన్‌కు సన్మానం



బ్యాంక్ చైర్మన్‌ను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

పిడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన వైఎం.ప్రసాద్‌రెడ్డిని కనిగిరి మండలం తాళ్లూరుకు చెందిన వైసిసి నాయకులు మూలె మాలకొండారెడ్డి, షేక్ పాశ్చా ,రమణయ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా మూలే మాలకొండారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీకోసం కష్టపడిన వారిని గుర్తుపెట్టుకొని తగిన ప్రాధాన్యత కల్పించటం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

పాఠ్యపుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని బొంతగుంటపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను ఎంఇఒ దాస్‌ప్రసాద్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతుల కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, ఉపాధ్యాయుడు జగన్నాథం నాగేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **పెద్దారవీడు** మండల పరిధిలోని సుంకేసుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపియుపి స్పెషల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.కష్ణప్రసాద్, డి.వినోద్‌శాస్త్రి, సర్పంచి రమేష్, పిసి చైర్మన్ దుగ్గి చిన్ననారారెడ్డి, వార్డు మెంబరు మాండ్ల పెద్దగాలీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మండల పరిధిలోని నాగంపల్లి హరిజనపాలెం ప్రాథమిక పాఠశాలలో చదవుతున్న విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను ఎంపిటిసి కోండ్రు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన విద్యాకానుక, జగనన్న గోరుముద్ద పిల్లలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి తాతిరెడ్డి పెద్దవెంకటరెడ్డి, వార్డు మెంబర్ వేము రామయ్య, కొండ్రు లక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తదితరులు పాల్గొన్నారు. **సిఎస్.పురం :** మండల పరిధిలోని కెజిబివి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 2వ సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంఇఒ పసాద్‌రావు, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, కోఆప్షన్ మెంబర్ మాబు, వీరాంజనేయులు, మిరియం వెంకటేశ్వర్లు, సర్పంచి బోట్ల చిరంజీవి, అద్దంకి రమణయ్య, ఉపాధ్యాయుడు కమ్మనేతి వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. **పొన్నలూరు :** పొన్నలూరు జిల్లా పరిష్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండో సెమిష్టర్ పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన విద్యాకానుక, జగనన్న గోరుముద్ద పిల్లలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు బి. వెంకట రావు, పిడిఎన్.చిరంజీవిరెడ్డి, టి.బాలకృష్ణ, జిలాని, రాము, సురేష్, ఎంఇఒ రవిచంద్రబాబు, టి.హరిబాబు పాల్గొన్నారు. **కనిగిరి :** మండలం ఏరువారిపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దమ్ము వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ముంతాజ్ బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చిన్నగంజాం :** స్థానిక మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండో సెమిష్టర్ పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోధ్యాయుడు కె. రామారావు,పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు జి. రామా కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** భట్టిప్రోలు మండలం సురేపల్లి పంచాయతీ పరిధిలోని తాతావారిపాలెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (హెచ్ ఇ)లో చదువుతున్న విద్యార్థులకు రెండవ విడత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి మండల మాజీ కన్వీనర్ పడమట శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పథకాలు వినియోగించుకొని ఉత్తమ ఫలితాల దిశగా క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డొక్కు నాగలక్ష్మి, పాలకవర్గ సభ్యులు రుక్మిణి పాల్గొన్నారు.

నేను అవినీతికి పాల్పడితే

నిరూపించి.. అరెస్ట్ చేయించండి

- మీ అవినీతిని నిరూపించేందుకు విత్ ఎవిడెన్స్‌తో నేను రెడీ

- చర్చకు రావాలంటూ ఎమ్మెల్యే బుర్రాకి డాక్టర్ ఉగ్ర సవాల్

ప్రజాశక్తి-కనిగిరి

తాను అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి పాల్పడిఉంటే ఇప్పుడు అధికారంలో ఉన్న మీరు నా అవినీతిని నిరూపించి అరెస్ట్‌చేయించాలని, మీ అవినీతిని విత్ ఎవిడెన్స్‌తో నిరూపించేందుకు నేను రెడిగా ఉన్నానని దమ్ముంటే చర్చకు రావాలని కనిగిరి ఎమ్మెల్యే బుర్రామధుసూదన్ యాదవ్‌కు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గటిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సవాల్ విసిరారు. శనివారం కనిగిరి పట్టణం లోని అమరావతి గ్రౌండ్‌లో గల టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 నుంచి తాను కనిగిరిలో చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతమైందని,యువనేత నారాలోకేష్ చేపట్టిన యవగళం పాదయాత్ర తాను విశ్వసించే గంగమ్మతల్లి ఆశీస్సులతో కనిగిరి నియోజకవర్గంలో దిగ్విజయంగా సాగిందన్నారు. టిడిపి శ్రేణులు సైనికుల్లా పనిచేయటం, ప్రజలు టిడిపి విజయాన్ని బలంగా కోరుకోవటం వలనే పాదయాత్ర అంతగా సక్సెస్ అయిందన్నారు. లోకేష్ మీపై చేసిన ఆరోపనలు నిజం కాదని నిరూపించుకోవాల్సింది పోయి తనపై వ్యక్తిగతం మాట్లాడటం తగదన్నారు. 44వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన కనిగిరి అభివృద్ధికి ఏమిచేసావో ధైర్యంగా చెప్పగలవా అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్ట్,నిమ్జ్, ట్రిపుల్ ఐటికళాశాల, శ్రీకాలహస్తి రైల్వేలైన్, ఇంటింటికి కుళాయిద్వారా సురక్షిత జలాల పంపిణీ ఏమయ్యాయని ప్రశ్నించారు. నాయకులంటే ప్రజలకు ఆదర్శంగా ఉండాలి తప్ప సిగ్గుపడేలా వ్యవహారశైలి ఉండకూడదని హితవు పలికారు. నీలాగా డబ్బును నమ్ముకొని రాజకీయాల్లోకి తాను రాలేదని ప్రజాబలం కోరుకుని రావటం జరిగిందన్నారు. తాను మాట్లాడటం వలన ఏమినష్టం జరిగిందో ఏ పథకం ఆగిపోయిందో చెప్పగలరా అని ప్రశ్నించారు. పదవులతో పనిలేకుండా ప్రజాసమస్యల పరిష్కారం, కనిగిరి అభివృద్ధే ధ్యేయంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తాను పనిచేస్తున్నానని తెలియజేశారు. కొలతలు వేస్తుంటే రోడ్డు ఏమైనా వేస్తామనుకొన్నామని కానీ యువగళం పాదయాత్రకు ఎంతమంది జనం వచ్చారని తెలుసుకొనేందుకు కావటం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, బేరి పుల్లారెడ్డి, షేక్అహ్మద్, సిహెచ్‌తిరుపాలు, పాలూరి సత్యం, పచ్చవ వెంకటేశ్వర్లు, వివిఆర్ మనోహర్‌రావు, గంగవరపు నాగిరెడ్డి, ముచ్చా రంగసాయి, కె శ్రీను, పి వెంకటేశ్వర్లు,ఎం వెంకటరెడ్డి,ఎం శ్రీను, కె అరుణ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను ఉరితీయాలని వర్షంలోనూ నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అఘాయిత్యానికి పాల్పడిన దోషులను, అందుకు సహకరించిన వారిని వెంటనే ఉరితీయాలని ఐద్వా కనిగిరి పట్టణ నాయకులు ప్రసన్న, బషీరా, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిసి కేశవరావు, జి శ్రీను డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను వ్యతిరేకిస్తూ శనివారం సాయంత్రం కనిగిరి పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌కె.ఖాదర్‌వలి, యు.పిచ్చయ్య, శాంతకుమారి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

పామూరు: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన దోషులను వెంటనే శిక్షించాలని ఐద్వా ఆధ్వర్యంలో పామూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షురాలు జి. భానుమతి, ఐద్వా నాయకురాలు బి పరిమళాదేవి మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఖాదర్ నిషా, అంకమ్మ, నాంచారమ్మ, మదారమ్మ, రమీజా, అంజలి, కొండమ్మ, రమణమ్మ, జెవివి నాయకులు కె.శంకర్, షేక్ ఆల్లాబక్షు పాల్గొన్నారు.

వర్షంలోనూ నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

పామూరులో నిరసన తెలుపుతున్న దృశ్యం

పుస్తకాలు అందజేస్తున్న కలెక్టర్

విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సకాలంలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తూ, ఇంగ్లీష్ మీడియంలో బోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన ఒంగోలులోని డిఆర్‌ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రెండో సెమిస్టర్ కు సంబంధించిన బైలింగ్వల్ (తెలుగు - ఇంగ్లీషులో ప్రచురించిన పాఠ్యపుస్తకాలను అందించారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఇఒ వివి సుబ్బారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ ఉన్నారు.

యువగళం కోసం చకచకా ఏర్పాట్లు

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలో యువగళం విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చకచక సాగుతున్నాయి. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర మండలంలో ఈనెల 23,24 తేదీలలో జరుగుతున్నందున నాయకులు ఏర్పాట్లుపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నారు. సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ చీమకుర్తిలో ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. 23వ తేది రాత్రి స్థానిక పడమర బైపాస్ రోడ్డు ప్రాంతంలో ప్రత్యేక విడిదిలో ఉంటారు.24వ తేది సాయంత్రం 3 గంటల నుంచి చీమకుర్తి పట్టణంలో పాద యాత్ర ప్రారంభమౌతుంది.ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ జరగనున్నది. ఈ నేపథ్యంలో సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాట్లుపై నాయకులు కసరత్తులు ముమ్మరం చూశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధరరావు, గొల్ల పూడి సుబ్బారావు, జి రాఘవరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, కోటేశ్వరరావు, ముప్పూరి చలమయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న విజయ్‌కుమార్

ఉపాధ్యాయుని సస్పెన్షన్ ఎత్తేయాలి

ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఐటి సెల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని సస్పెన్షన్ ఎత్తివేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో వివిధ పనుల కోసం సహాయకులుగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై నియమించుకుంటారన్నారు. ఇలా నియమించుకున్న ఉపాధ్యాయులు ఏడీ, సూపరింటెండెంట్, సెక్షన్ గుమస్తాలుగా ఏఎస్ఒ ఆదేశాల మేరకు పనిచేస్తుంటారన్నారు. ఇటీవల జరిగిన బదిలీలు, ప్రమోషన్స్‌లో ఇద్దరు ఉపాధ్యాయులకు అక్రమంగా పోస్టింగ్ ఇచ్చారని ఆరోపణలపై ఏడీ, సూపరింటెండెంట్, పి.వి. శేషగిరిరావు లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ విషయంలో ఆ ఇద్దరి ఉపాధ్యాయులకి పోస్టులు బ్లాక్ చేయమని కమిషనర్ కార్యాలయానికి మెయిల్ చేశారని, అందులో పివి శేషగిరిరావు పాత్ర లేదన్నారు. కార్యక్రమంలో రఘుబాబు, వై.వెంకటరావు, టియల్. కాంతారావు, యస్. రవి, డి.శ్రీనివాసులు, బి. అశోక్ కుమార్, దాసరి శ్రీను, పి. జాలరామయ్య, పులి శ్రీను, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నేతలు

24న మద్దిపాడులో స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక స్పందన కార్యక్రమం మద్దిపాడులో ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మద్దిపాడు ఆవాస్ హెూటల్, రిసార్ట్‌లో సోమవారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు జరుగుతుందన్నారు. మద్దిపాడులో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి తప్పనిసరిగా జిల్లా అధికారులందరూ హాజరు కావాలని కోరారు. ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

గిరిజన యువకుడిపై

దాడి చేసిన దుండగులను శిక్షించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గిరిజన యువకుడిపై దాడి చేసిన మూత్రం పోసిన దుండగులను కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బాధితునికి న్యాయం చేయాలని గిరిజన సంఘం ,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలోని జయప్రకాష్ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో నివాసం ఉంటున్న ఎం. నవీన్ పై మూత్రం పోసి దాడి చేసిన దుండగులను శిక్షించాలన్నారు. కెవిపిఎస్ నగర నాయకులు ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి నెల దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు పైన సమీక్షలు నిర్వహించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సుబ్బారావు, ఈ శ్రీనివాసులు ,ఎం ఇస్సాకు, వంశీ పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతే లక్ష్యం

జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు వాటి పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెమిష్టర్-2 పాఠ్యపుస్తకాల పంపిణీని ఆమె ఎమ్మెల్యే టిజెఆర్‌సుధాకరబాబు,మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డిలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమ్మఒడి,విద్యాకానుకలాంటి వివిధ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే నూతన ఒరొడిని నెలకొల్పిందన్నారు.విద్యార్థులకు సకాలంలో జెవికె కిట్లు అందజేసి చదువులు సజావుగా సాగేలా చేసిందన్నారు.విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలన్నారు.కార్యక్రమంలో ఎంఈఓలు ఎస్ వెంకటేశ్వర్లు,కె శివాజీలు, విద్యాకమిటి ఛైర్మన్ డాక్టర్ బి జవహర్,మున్సిపల్ ఛైర్మన్ చల్లాఅంకులు,కె శేఖరరెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న బూచేపల్లి, టిజెఆర్

అభివృద్ధి పనులు ప్రారంభం

చీమకుర్తి మండలంలోని చినరావిపాడులో గడప గడప కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి పాల్గొన్నారు. శనివారం చినరావి పాడులో పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారం భించారు. రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన బిటి రోడ్డు, సిసి రోడ్లను ప్రారంభించారు. నాడు-నేడు లో నిర్మించిన పాఠశాల భవనాల సముదాన్ని ప్రారంభించారు. శ్మశానంలో నిర్మించిన కర్మకాండల భవనాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూచేపల్లివెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతంగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు,మండల వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు దాసరి లక్ష్మినారాయణ, కత్తి రమణారెడ్డి పాల్గొన్నారు.